HAPPY Diwali FESTIVAL OF LIGHTS

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

నవంబర్, 2021 సంపుటి 11, సంచిక 6

www.namastenri.net







## సమాజసేవకు... పద్మ అవార్డుల గుర్తింపు


3వ పేజీలో...




దీపావళి వేడుకలు 10వ పేజీలో...



కేటీఆర్ ఫ్రాన్స్ పర్యటన సక్సెస్ 5వ పేజీలో...



చిరు జోరు... 154వ సినిమా ప్రారంభం 12వ పేజీలో...



బాలకృష్ణకు జోడీగా శృతిహాసన్ 13వ పేజీలో...



'త్రీ రోజెస్'...మామూలు టేస్ట్ కాదు... 13వ పేజీలో...


SAMOOHA
PROJECTS PVT LTD
SAMOOHA PHARMA VALLEY
PHARMA CITY, HYDERABAD
OFFER PRICE
₹3999/-
per Sq YD
Including
Maintaince &
Club House
SAMOOHA
PROJECTS
amazon
OUR PROJECTS :
SAMOOHA
GREEN PHARMA ONE
SAMOOHA
PHARMA VALLEY
SAMOOHA
GOLDEN GATE
SAMOOHA
PHARMA VILLAGE
SAMOOHA
VAARI SONTHILLU
SAMOOHA
PHARMA AVENUE
+91 9652659730 / +91 7780698936
www.samoohaprojects.com

# పద్మ అవార్డులు... సామాన్యుల నుంచి పెద్దల వరకు...

పలు రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పౌర పురస్కారాలు 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవం దిల్లీలో ఇటీవల అట్టహాసంగా జరిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది. 2020 ఏడాదికి సంబంధించి 148 మందికి పద్మ అవార్డులను ప్రదానం చేసిన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2021 ఏడాదికిగాను 119 మందికి అవార్డులను అందజేశారు. పద్మ అవార్డులు అందుకున్న 119 మందిలో ఏడుగురికి పద్మవిభూషణ్, 10 మందికి పద్మభూషణ్, 102 మందికి పద్మశ్రీ అవార్డులు దక్కాయి. పద్మ అవార్డుల ప్రదానోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరులు హాజరయ్యారు.

పద్మ అవార్డులు అందుకున్న వారిలో 29 మంది మహిళలు, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. 16 మందికి మరణానంతరం పద్మ పురస్కారాలు దక్కాయి. ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ సాహూను, తెలుగు సినీరంగానికి చెందిన ప్రముఖ గాయకుడు, దివంగత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంను పద్మవిభూషణ్ పురస్కారాలు వరించాయి. లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు పద్మభూషణ్ అవార్డు దక్కింది. అసోం మాజీ సీఎం తరుణ్ గోగోయ్‌కి మరణానంతరం పద్మభూషణ్ పురస్కారం దక్కగా ఆయన తరపున ఆయన సతీమణి అవార్డును అందుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు పద్మశ్రీ అందుకున్నారు. ఏపీ నుంచి రామస్వామి అన్నవరపు (కళారంగం), ప్రకాశ్‌రావు అసవడి (సాహిత్యం, విద్య), నిడుమోలు సుమతి (కళలు), తెలంగాణకు చెందిన కనకరాజు కళా రంగంలో పద్మశ్రీ అవార్డు స్వీకరించారు. పద్మశ్రీ అవార్డులను అందుకున్న వారిలో మేఘాలయాకు చెందిన మహిళా రైతు, 94 ఏళ్ల వర్కింగ్ జర్నలిస్ట్ కూడా ఉన్నారు. చిత్రసీమ నుంచి తమ తమ విభాగాల్లో సేవలు అందిస్తున్న నటి కంగనా రనౌత్, దర్శక,నిర్మాత కరణ్ జోహార్, నిర్మాత ఏక్తా కపూర్, సంగీత దర్శకుడు అద్నన్ సమి, నేపథ్య గాయకుడు సురేష్ వద్కర్, సీనియర్ నటి సరితా జోషి 'పద్మశ్రీ' అవార్డులు అందుకున్నారు.



**హరేకల హాజబ్బా**

పద్మపురస్కారాల బహుకరణ దశలో తెల్లటి ధోవతి, చొక్కా, కండువా, కాళ్లకు చెప్పులు లేని 68ఏండ్ల వ్యక్తి హరేకల హాజబ్బా అందరి దృష్టిని ఆకర్షించారు. ఆయనకు రాష్ట్రపతి నుంచి పద్మశ్రీ అందుకున్నారు. మంగళూరు వీధులలో పండ్లు అమ్ముకుని బతికే ఈ వ్యక్తి నిరుపేదనే, అయితే తను పండ్లు అమ్మడం ద్వారా వచ్చేదాంట్లోనే కొంతవేనుకేస్తూ వచ్చాడు. పేద విద్యార్థులు చదువుకునేందుకు ఈ సొమ్ముతో ఓ పాఠశాల కట్టించాడు. ఈ విధంగా ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవను గుర్తించి ఇప్పుడు పద్మశ్రీ పురస్కారం ఆయన సేవాఫలంగా దక్కింది. మంగళూరు తాలూకాలోని న్యూపడపు గ్రామానికి చెందిన ఈ వ్యక్తి మంగళూరులో బత్తాయిలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. జీవితంలో చదువు విలువ ఏమిటనేది తన అనుభవాలతో తెలుసుకుని తన లాగా ఎవరూ నిరక్షరాసులుగా మారకూడదని కోరుకున్నాడు. దీనికి అనుగుణంగా కష్టపడి స్కూల్ నిర్మాణం చేపట్టాడు. ఈ స్కూల్ ద్వారా ఎందరో ఇప్పుడు విద్యావంతులు అయ్యారు.



**తులసి గౌడ**

అవార్డు ప్రదానోత్సవం సమయంలో తులసి గౌడ అని పేరు పిలవగానే.. సంప్రదాయ దుస్తుల్లో, కాళ్లకు కనీసం చెప్పులు కూడా లేని ఓ 76ఏళ్ల మహిళ నడుచుకుంటూ వస్తుంటే.. దర్బార్ హాల్‌లోని కళ్లన్నీ ఆమెవైపు ఆశ్చర్యంగా, ఆనందంగా చూస్తూ ఉండిపోయాయి. ఆమెను చూడగానే అడవి తల్లికి ఆడబిడ్డ ఉంటే ఇలాగే ఉంటుందేమో అనిపించింది. ఏ క్షణాన ఆమెకు 'తులసి' అని పేరుపెట్టారో గానీ, ఆ పేరుకు తగ్గట్లుగా ఆమె జీవితం కూడా ప్రకృతితో మమేకమైంది. సాధారణంగా రాణులు కోటలు కడతారు.. కానీ కర్ణాటకకు చెందిన ఈ మనసున్న మారాణి తులసి మాత్రం ప్రత్యేకమైన కోటను నిర్మించింది. ఏకంగా 40 వేల వృక్షాలతో వనసామ్రాజ్యాన్నే సృష్టించింది. గత ఆరు దశాబ్దాలుగా పర్యావరణానికి ఆమె చేసిన ఈ సేవే.. పద్మశ్రీ అవార్డును తెచ్చిపెట్టింది. ఎంతో మంది ప్రముఖుల మధ్య సోమవారం ఆమె దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. ఆ పెద్దావిడను చూడగానే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఎంతో గౌరవంగా ప్రతినమస్కారం చేయడం అక్కడున్న అందర్నీ ఆకర్షించింది.కర్ణాటకలోని అంకోలా తాలూకా హొన్నాలి గ్రామానికి చెందిన తులసి గౌడ.. హాలక్కీ గిరిజన కుటుంబంలో జన్మించారు. ఆమెకు రెండేళ్ల వయసులోనే తండ్రి మరణించారు. దీంతో పూట గడవడానికి రోజూ తల్లితో కలిసి కూలీ పనులకు వెళ్లేది. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువుకు దూరమవడంతో తులసికి చదవడం, రాయడం రాదు. 10-12 ఏళ్ల వయసులోనే గోవింద గౌడ అనే వ్యక్తితో ఆమెకు వివాహం జరిగింది. ఆ తర్వాత కొన్నాళ్లకు ఆమె భర్త మరణించాడు. తన జీవితంలో చీకట్లు కమ్మినందుకు ఆమె ఎప్పుడూ కుంగిపోయేది. దీని నుంచి బయటపడటానికి నిత్యం దగ్గర్లోని అడవిలో గడిపేది. అక్కడి చెట్లే ఆమెకు ఓదార్పునిచ్చేవి. ఆనందాన్నిచ్చేవి. అలా ఆమెకు అడవితో అనుబంధం ఏర్పడింది. చిన్నతనం నుంచే తులసికి మొక్కలంటే ప్రాణం.. ఎన్నో రకాల మొక్కలు నాటేది. రాను రాను అదే తన జీవితం అయిపోయింది. ఆమె మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం చూసి అటవీ శాఖ అధికారులు ఆమెను తాత్కాలిక ఉద్యోగిగా నియమించుకున్నారు. ఆమె అంకితభావం చూసి కొన్నాళ్లకు ఆమెను శాశ్వత ఉద్యోగిగా నియమించారు. ఇలా పద్నాలుగేళ్ల పాటు అటవీశాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు.అయితే మొక్కల పెంపకాన్ని మాత్రం ఆపలేదు. అరవై ఏళ్లలో నలభై వేలకు పైగా మొక్కలు నాటి వాటిని పెంచి పెద్ద చేసి 'తులసి'వనంగా మార్చారు. తులసి చదువుకోలేదు గానీ ఆమెకు చెట్ల గురించి ఆమెకు తెలియని విషయాలు లేవంటే అతిశయోక్తి కాదు. మొక్కులు ఎప్పుడు నాటాలి, ఎన్ని నీళ్లు పోయాలి, దాని జీవితకాలం.. ఔషధ గుణాలు.. ఏది అడిగినా చటుక్కున చెప్పేస్తారు. శాస్త్రవేత్తలు కూడా అబ్బురపడేంత వృక్ష విజ్ఞానం ఆమె సొంతం. అందుకే పర్యావరణవేత్తలు ఆమెను 'ఎన్‌సైక్లోపిడియా ఆఫ్ ఫారెస్ట్' అని పిలుస్తారు. కానీ ఆమె ఊరి వాళు మాత్రం ఆమెను వనదేవతగా కొలుస్తారు. ఆమెను చూడటానికే చాలా మంది దూర ప్రాంతాల నుంచి వస్తుంటారు. అరుదైన వృక్షాల జాతుల గురించి తెలుసుకొని పోతుంటారు. 76ఏళ్ల వయసులోనూ తులసి ఏ మాత్రం అలసట చెందకుండా మొక్కలు నాటి, నీళ్లు పోసి కన్నబిడ్డలా వాటిని పెంచుతారు. తనకొచ్చే పింఛను డబ్బులన్నింటినీ వాటికే ఖర్చు చేస్తున్నారు.



**నందా ప్రస్తీ**

ఒడిశాకు చెందిన 102 ఏళ్ల టీచర్ నందా ప్రస్తీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు. విద్యారంగంలో నందా చేసిన సేవలకు ఆయనకు ఈ అవార్డు











వరించింది. నందా సర్ అని కూడా పిలువబడే ప్రస్టీ ఒడిశాలోని జాజ్‌పూర్‌లో పిల్లలతోపాటు పెద్దలకు ఉచిత విద్యాను అందించేందుకు తనను తాను అంకితం చేసుకున్నాడు. తన గ్రామంలో నిరక్షరాస్యతను నిర్మూలించడమే అతని ప్రధాన లక్ష్యంగా చేసుకున్నాడు.

**తెలుగువాళ్ళకు...**

ఆంధ్రప్రదేశ్ నుంచి ముగ్గురు, తెలంగాణ నుంచి ముగ్గురు 'పద్మ' అవార్డులు అందుకున్నారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు, చిత్తూరు జిల్లా మదనపల్లె వాస్తవ్యులు, సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ముంతాజ్ అలీ పద్మభూషణ్ పురస్కారాలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా మందరాడకు చెందిన నాటకరంగ కళాకారుడు యడ్ల గోపాలరావు, అనంతపురం జిల్లాకు చెందిన తోలుబొమ్మలాట కళాకారుడు దాళవాయి చలపతిరావు రాష్ట్రపతి నుంచి పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారు. తెలంగాణ నుంచి రైతు శాస్త్రవేత్త చింతల వెంకట్‌రెడ్డి, సంస్కృత వాచస్పతిగా పేరొందిన శ్రీభాష్యం విజయసారథి పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారు.

# ముగిసిన మోదీ ఇటలీ, యుకె పర్యటన

భారత ప్రధాని మోడీ ఢిల్లీకి చేరుకున్నారు. ఇటలీ, యూకే పర్యటనకు వెళ్లిన మోడీ..ఆ పర్యటన ముగించుకొని ఢిల్లీకి చేరుకున్న మోడీకి అధికారులు స్వాగతం పలికారు. ఈ పర్యటన లో జీ20 , కాప్?26 ప్రపంచ వాతావరణ సదస్సుల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా కర్బన ఉద్గారాలను తగ్గించే విషయంలో కీలక ప్రకటన చేశారు మోదీ. 2070 నాటికి కర్బన ఉద్గారాల రహిత(నెట్ జీరో) దేశంగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. అంతకుముందు, కరోనా పోరాటంలో ప్రపంచానికి బాసటగా నిలుస్తామని ప్రధాని నరేంద్ర మోదీ జీ20 సదస్సులో పేర్కొన్నారు. 2022 చివరి నాటికి భారత్ 500 కోట్ల కొవిడ్ టీకా డోసులను ఉత్పత్తి చేస్తుందని చెప్పారు.

గ్లాస్గోలో జరిగిన కాప్-26 సదస్సు సందర్భంగా మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారిద్దరూ పలు విషయాలపై చర్చించుకున్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద సాఫ్ట్‌వేర్ సంస్థ కో ఫౌండర్ బిల్ గేట్స్‌తో ప్రధాని మోడీ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారతదేశంలో పెటుబడులు, ఉపాధి తదితర అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. వాతావరణ మార్పులను తగ్గించడంలో కృషి చేయడంతోపాటు సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఇరువురు చర్చించిటన్లు భారత ప్రధాని కార్యాలయం తెలిపింది. మోదీ తన పర్యటనలో భాగంగా తొలుత రోమ్ నగరంలో ల్యాండ్ అయ్యారు. అక్కడ రెండు రోజుల జీ20 సదసులో పాల్గొన్నారు. అంతేకాకుండా వాటికన్ సిటీకి చేరుకుని అక్కడ పోప్ ఫ్రాన్సిస్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పోప్ ఫ్రాన్సిస్‌ను భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోదీ ఆహ్వానం అందించారు. జీ 20 సదస్సు సందర్భంగా వివిధ దేశాల అధినేతలతో భారతదేశం ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమయ్యారు. వారితో పలు అంశాలపై చర్చించారు. ఆ తర్వాత మోదీ యూకే బయలుదేరి వెళ్లారు. స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగిన ఐకరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సు హాజరయ్యారు. అక్కడ యూకే, ఆస్ట్రేలియా దేశాధినేతలను మోదీ కలుసుకున్నారు. ఐదురోజుల పర్యటన ముగించుకుని ఇండియాకు తిరిగి వచ్చారు.



# కేటీఆర్ ఫ్రాన్స్ టూర్ సక్సెస్....

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కే. తారకరామారావు ఇటీవలి ఫ్రాన్స్ పర్యటన సక్సెస్ అయింది. వివిధ వర్గాలతో, కంపెనీ సిఇఓలతో, ఇతరులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ప్యారిస్ పర్యటనలో భాగంగా ఫ్రెంచ్ సెనేట్‌లో చేసిన కీలకోపన్యాసానికి వాణిజ్య, రాజకీయ ప్రముఖుల నుంచి విశేష స్పందన వచ్చింది. కేటీఆర్ ప్రసంగానికి సభికులు కరతాళ ధ్వనులతో స్పందించారు. పారిస్‌లోని ఫ్రెంచ్ సెనేట్‌లో జరిగిన యాంబిషన్ ఇండియా-2021 బిజినెస్ ఫోరమ్‌లో మంత్రి కేటీఆర్ చేసిన కీలకోపన్యాసం ప్రపంచవ్యాప్తంగా వివిధ నాయకుల నుంచి ప్రశంసలు అందుకుంది. ప్రతిష్టాత్మక కాన్ఫరెన్స్‌లో కొవిడ్ అనంతర కాలంలో "ఇండో-ఫ్రెంచ్ సంబంధాల భవిష్యత్తును రూపొందించడం" అనే అంశంపై మంత్రి ప్రసంగించారు. ఏడేళ్లుగా సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తున్న తీరును వివరిస్తూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఫ్రెంచ్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికారు. కేటీఆర్ మాట్లాడుతూ జాతీయ విధానాలు కేంద్ర ప్రభుత్వ పరిధి అయితే, భారత సమాఖ్య నిర్మాణంలో రాష్ట్రాలు కూడా భూమి కేటాయింపు, ఆమోదం, అనుమతులు అందించడంలో కీలక పాత్ర వహిస్తున్నాయి అంటూ, తెలంగాణలో గత ఏడేళ్లలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని మంత్రి కేటీఆర్ వివరించారు. తెలంగాణ ప్రభుత్వ పెట్టుబడిదారుల అనుకూల విధానాలు, రాష్ట్రంలో నెలకొన్న పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను కేటీఆర్ సెనేట్ వేదికగా ప్రస్తావించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను అన్వేషించాలని ఫ్రెంచ్ పెట్టుబడిదారులకు సూచిస్తూ వారిని తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం ఫ్రెంచ్ కంపెనీలకు, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు ప్రత్యేక పారిశ్రామిక






క్లస్టర్‌ను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రగతిశీల రాష్ట్రమని, తెలంగాణ ప్రభుత్వ టీఎస్ఐపాస్ పాలసీ పారదర్శకతతో కూడిన స్వీయ ధ్రువీకరణను అనుమతిస్తుందని, చట్టం ప్రకారం 15రోజుల్లో అన్ని రకాల అనుమతులకు సంబంధించి పూర్తి క్లియరెన్స్ లభిస్తుందన్నారు. ఈ 15 రోజుల వ్యవధిలో అనుమతుల జారీ జరగకపోతే 16వ రోజున పూర్తి అనుమతులు లబించి ఆమోదించినట్లు భావించవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణకు టీఎస్ఐఐసీలో 200 వేల ఎకరాల పారిశ్రామిక భూమి అందుబాటులో ఉందని, విద్యుత్, నీరు, అత్యుత్తము మౌలిక సౌకర్యాలను కలిగి ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ సందరరేగా తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్‌ను కేటీఆర్ హైలైట్ చేస్తూ ప్రభుత్వం తన సొంత ఖర్చులతో శిక్షణనిచ్చి, వారిని నాణ్యమైన మానవ వనరులుగా మారుస్తుందన్నారు.



ఇది స్థానిక ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఏ కంపెనీ అయినా భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే ఇతర రాష్ట్రాలు ఆఫర్ చేస్తున్న అంశాల కంటే తాము ఎక్కువ ఆఫర్ చేస్తామని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించి తెలంగాణను భాగస్వామ్య రాష్ట్రంగా ఎంపిక చేసినందుకు ఫ్రెంచ్ సెనేట్‌కు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు.



# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:11 November : 2021 Issue: 6

Editor, Printer, Publisher
**Subba Rayudu**
mahacityeditor@gmail.com

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44


## ఏపీఎస్ఆర్టీసీ ద్వారా భక్తులకు శ్రీవారి దర్శనం



ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాప్తి దృష్టా గత రెండేళ్ల కాలంపాటు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి దర్శనాలను రద్దుచేసిన విషయం తెలిసిందే. అనంతరం భక్తుల కోసం దర్శనాలను పరిమితం చేసింది.. క్రమంగా భక్తుల సంఖ్యను పెంచుతూ ఉచిత దర్శనాలు,వీఐపీ బ్రేక్, రూ.300 దర్శనాలు కరోనా నిభందన మేరకు అనుమతి ఇస్తోంది. ఈ క్రమంలోనే రూ. 300ల స్పెషల్ దర్శన టికెట్లను విడుదల చేశారు.

అయితే పరిమిత సంఖ్యలో టికెట్లు విడుదల చేస్తుండడంతో.. చాలా తక్కువ సమయంలో టికెట్లు కొనుగోళ్లు జరుగుతున్నాయి. దీంతో దేశ విదేశాల్లోని వెంకన్న భక్తులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఇలా టికెట్ దొరకని వారి కోసం టీటీడీ, ఏపీఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ విధానం ద్వారా తిరుమల శ్రీవారిని దర్శించుకునే అవకాశాన్ని ఇటీవల టీటీడీ కల్పించింది .ఇందులో భాగంగా దేశంలోని పలు ప్రాంతాలు నుండి తిరుపతికి ఆర్టీసీ బస్సుల్లో వచ్చే ప్రయాణికులకు రోజుకు 1000 దైవ దర్శనం టికెట్లు అందుబాటులోకి తీసుకొచ్చింది.



పారిస్‌లో ఉన్న ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్ 'క్యాంపస్ స్టేషన్ ఎఫ్'ను కేటీఆర్ సందర్శించారు. తెలంగాణలో ఆవిష్కరణల వాతావరణం పెంపొందించేందుకు 'టీ హబ్', 'వీ హబ్', 'టీ వర్క్స్'వంటి ఇంక్యుబేటర్లతో అవకాశాలు, పరస్పర అవగాహనపై చర్చించారు. పారిస్ నడిబొడ్డున గతంలో రైల్వే డిపోగా ఉన్న 'స్టేషన్ ఎఫ్'ను వేయి స్టార్టప్‌లతో కూడిన ప్రత్యేక క్యాంపస్‌గా తీర్చిదిద్దిన తీరుపై వివరాలు సేకరించారు. ఇటీవల హైదరాబాద్ విమానాశ్రయంలో పెట్టుబడులు పెట్టిన 'ఎయిర్‌పోర్ట్స్ డి పారిస్'(ఏడీపీ) చైర్మన్, సీఈఓ ఆగస్టిన్ రోమనెట్‌తోనూ కేటీఆర్ బృందం సమావేశమై చర్చించింది. కరోనా తదనంతర పరిస్థితుల్లో భారత్‌లో విమానయాన పరిశ్రమ వేగంగా వృద్ధి చెందేందుకు అవకాశాలు ఉన్నట్లు మంత్రి చెప్పారు. సనోఫీ ఇంటర్నేషనల్ ఆపరేషన్స్ హెడ్ ఫాబ్రిస్ బస్చిరా, గ్లోబల్ వ్యాక్సిన్ పబ్లిక్ అఫైర్స్ హెడ్ ఇసాబెల్లె డెస్చాంప్‌తోనూ కేటీఆర్ వేర్వేరుగా భేటీ అయ్యారు. సనోఫి సంస్థ త్వరలో హైదరాబాద్‌లోని తమ ఫెసిలిటీ ద్వారా 'సిక్స్ ఇన్ వన్'వ్యాక్సిన్ ఉత్పత్తిని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

పారిస్ పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధుల బ్ృందం వరుసగా రెండోరోజు కూడా పలు ఫ్రెంచ్ వ్యాపార సంస్థల అధినేతలతో సమావేశమైంది. మూవ్‌మెంట్ ఆఫ్ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ ఫ్రాన్స్ (ఎంఈడీఈఎఫ్) డిప్యూటీ సీఈఓ జెరాల్డిన్‌తో జరిగిన భేటీలో ఫ్రెంచ్ ఎస్ఎంఈలకు తెలంగాణ రాష్ట్రం ఇస్తున్న సహకారాన్ని కేటీఆర్ వివరించారు. ఫ్రాన్స్‌లోని 95 శాతం వ్యాపార సంస్థలు, ఎస్ఎంఈలు ఎంఈడీఈఎఫ్ నెట్‌వర్క్‌లో అంతర్భాగంగా ఉన్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఆహార ధాన్యాలు, మాంసం, పాలు, చేపల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ఇటీవలి కాలంలో సాధించిన విజయాలను మంత్రి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అవకాశాలు పెరిగాయని చెప్పారు.

ప్రపంచంలోని అతిపెద్ద క్షిపణివ్యవస్థల తయారీలో పేరొందిన ఎంబీడీఏకు చెందిన అత్యున్నత బృందంతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఎంబీడీఏ డైరెక్టర్ బోరిస్ సోలొమియాక్, పాల్‌నీల్ లీ లివెక్‌తో పాటు భారత్, ఆసియా వ్యవహారాలు చూసే సంస్థ సీనియర్ ఉపాధ్యక్షులు జీన్ మార్క్ పీరాడ్ ఈ భేటీలో పాల్గొన్నారు. తయారీ రంగంలో తెలంగాణలో భాగస్వామ్యానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు రాష్ట్రాన్ని సందర్శించాల్సిందిగా ఎంబీడీఏ బృందాన్ని కేటీఆర్ కోరారు. వరుస భేటీల్లో భాగంగా ఫ్రాన్స్‌కు చెందిన 'ఏరోక్యాంపస్ ఎక్విటైన్'సేల్స్ డైరెక్టర్ జేవియర్ అడిన్‌తోనూ కేటీఆర్ భేటీ అయ్యారు. ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం ఎయిర్ అటాషెగా ఉన్న ఎయిర్ కమెడోర్ హిలాల్ అహ్మద్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఫ్రాన్స్‌లో భారత రాయబారి జావేద్ అష్రఫ్‌తోనూ కేటీఆర్ బృందం భేటీ అయింది. పెట్టుబడులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను ఆయనకు వివరించారు. ఫ్రెంచ్ కంపెనీల నుంచి పెట్టుబడులు రాబట్టేందుకు అవకాశమున్న ప్రాధాన్య రంగాల గురించి మదింపు చేయాలని కోరారు. కాస్మెటిక్ వ్యాలీ డిప్యూటీ సీఈవో ఫ్రాంకీ బిచరావ్‌తో జరిగిన భేటీలో తెలంగాణలో కాస్మెటిక్స్ తయారీకి ఉన్న అవకాశాలపై చర్చించారు.

ఫ్రాన్స్ పర్యటనలో తొలిరోజున రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఫ్రెంచ్ ప్రభుత్వ డిజిటల్ అఫైర్స్ అంబాసిడర్ హెన్రీ వర్డియర్‌తో భేటీ అయ్యారు. ఇన్నోవేషన్, డిజిటలైజేషన్, ఓపెన్ డేటా వంటి అంశాలపై ఫ్రాన్స్ తెలంగాణ మధ్య పరస్పర సహకారంపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్నోవేషన్, స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించడానికి జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి, ఓపెన్ డేటా పాలసీ గురించి, రాష్ట్రంలో నిర్మాణం అవుతున్న డిజిటల్ ఇన్ఫ్ ప్రాస్ట్రక్చర్‌పై మంత్రి కేటీఆర్, ఫ్రెంచ్ రాయబారికి వివరించారు. అటు తెలంగాణలోని స్టార్టప్ సంస్థలకు ఫ్రాన్స్‌లో, ఇటు ఫ్రాన్స్‌లోని సంస్థలకు తెలంగాణలో వ్యాపార, వాణిజ్య అవకాశాలు కల్పించడంపై విస్తృతంగా చర్చించారు. మంత్రి కేటీఆర్ కు ఈ విదేశీ గడ్డ మీద ఒక ఆత్మీయ అతిథి తారసపడ్డారు. మూడు దశాబ్దాలకు పైగా తెలుగు భాష మీద పరిశోధన చేస్తూ, తెలుగులో అనర్గళంగా మాట్లాడే ప్రొఫెసర్ డానియేల్ నెగర్స్ మంత్రి కేటీఆర్ ను కలిశారు. ఈ పర్యటనలో జరిగిన సమావేశంలో ఫ్రాన్స్‌లో భారత డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ కే ఎం ప్రఫుల్ల చంద్ర శర్మ, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, డిజిటల్ మీడియా డైరెక్టర్ కొణతం దిలీప్, డైరెక్టర్ ఏవియేషన్ ప్రవీణ్ పాల్గొన్నారు.



దాదాపు వందేళ్ల క్రితం చోరికి గురైన మాత అన్నపూర్ణా దేవి విగ్రహాన్ని కెనడా నుండి భారత్ కు తెచ్చారు డిల్లీ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి యూపీ ప్రభుత్వానికి విగ్రహాన్ని అప్పగించారు.



ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్‌తో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. భువనేశ్వర్ వెళ్లిన సీఎం జగన్ ఇరు రాష్ట్రాల మధ్య పెండింగ్‌లో ఉన్న వివాదాలపై చర్చించారు

# స్వరూపానందేంద్ర సరస్వతి జన్మదిన వేడుకలు



విశాఖ జిల్లా చినముషిడివాడలోని శ్రీ శారదా పీఠంలో స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ జన్మదిన వేడుకలను ఇటీవల ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా నాగుల చవితి పర్వదినం రోజున జరిగే ఈ వేడుకల్లో భాగంగా స్వామీజీ చేతుల మీదుగా పీఠ ఆస్థాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి, సుబ్రహ్మణ్యస్వామి, దాసాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి చేతుల మీదుగా స్వామీజీకి కూపి స్నపనం, వేద మంత్రోచ్ఛారణల నడుమ పాదపూజ చేశారు. శాస్త్రోక్తంగా పూర్ణాహుతి జరిపారు. ఈ సందర్భంగా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ మాట్లాడుతూ, వేద పరిరక్షణ, హైందవ ధర్మ రక్షణే ధ్యేయంగా శ్రీ శారదాపీఠం ముందుకు సాగుతోందని చెప్పారు. పీఠం ఇంత గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందంటే పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ ధర్మ మార్గమే కారణమని తెలిపారు. ఆదిశంకరుడి అడుగుజాడలే తమకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా స్వాత్మా నందేంద్ర మాట్లాడుతూ భారతదేశపు మూలాల నుంచి అద్వైత సిద్ధాంతాన్ని వెలికి తీసింది ఆదిశంకరాచార్యులేనని.. ఆయన ఆలోచనలు తలచుకుంటూ పురుడుపోసుకున్నదే విశాఖ శ్రీ శారదా పీఠమన్నారు. టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వామీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, వెలంపల్లి శ్రీనివాస్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, డాక్టర్ సీదిరి అప్పలరాజు, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, దేవదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి వాణీమోహన్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, మార్గాని భరత్, ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్‌రాజ్, కరణం ధర్మశ్రీ, గుడివాడ అమర్‌నాథ్, చెట్టి పాల్గుణ, కారుమూరి నాగేశ్వరరావు, వెంకట చిన్నఅప్పలనాయుడు, తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్ స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నారు.




# వంగూరి సాహిత్యసేవ అభినందనీయం...




తెలుగు సాహిత్య పునరుజ్జీవం జరగాల్సిన అవసరం ఉందని, భాష-సంస్కృతుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ చొరవ తీసుకోవాలని, సాహిత్యానికి వంగూరి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంస్థ ప్రచురించిన 100వ తెలుగు గ్రంథాన్ని న్యూఢిల్లీలోని ఆయన అధికారిక భవనంలో అంతర్జాల వేదిక ద్వారా ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సాహితీ సదస్సును, పుస్తకాన్ని ప్రముఖ గాయకుడు శ్రీ ఎస్పీ బాలుకి అంకితం చేయడం పట్ల అభినందనలు వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి, 27 ఏళ్ళుగా తెలుగు భాషా సదస్సులు నిర్వహిస్తున్న వంగూరి ఫౌండేషన్ చేస్తున్న కృషి ముదావహమని, 100 పుస్తకాలను ప్రచురించడం గొప్ప ప్రయత్నమని తెలిపారు. తెలుగు భాషా సంస్కృతుల కోసం తాను ప్రతి ఒక్కరి నుంచి ఇలాంటి చొరవను ఆకాంక్షిస్తున్నామని, తెలుగు భాష సంస్కృతులను ముందు తరాలకు తీసుకుపోయే ఏ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు.

అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతికత విజ్ఞానం భాషాభివృద్ధికి అనుకూలంగా ఎన్నో నూతన అవకాశాలను అందిస్తోందన్న ఉపరాష్ట్రపతి, వీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా భాషా సంస్కృతులను అభివృద్ధి చేసుకోగలమని తెలిపారు. భాషను మరచిపోయిన నాడు, మన సంస్కృతి కూడా దూరమౌతుందన్న ఆయన, మన ప్రాచీన సాహిత్యాన్ని యువతకు చేరువ చేయాలని సూచించారు. తెలుగులో ఉన్న అనంతమైన సాహితీ సంపదను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకొచ్చే బాధ్యతను తెలుగు భాష కోసం కృషి చేస్తున్న సంస్థలు తలకెత్తుకోవాలన్న ఉపరాష్ట్రపతి, మన పదసంపదను సైతం ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలన్నారు. అంతర్జాల వేదికగా సాహిత్య, భాషాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థలను ఈ సందర్భంగా అభినందించిన ఆయన, ఈ పుస్తక సంపాదకులైన వంగూరి చిట్టెన్ రాజు, శాయి రాచకొండ, రాధిక మంగిపూడికి, రచయితలకు, ప్రచురణకర్తలకు పేరు పేరునా అభినందనలు తెలిపారు. గతాన్ని నెమరువేసుకుంటూ, వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ తెలుగు భాష భవిష్యత్తు కోసం ప్రణాళికలు రచిస్తున్న ఈ తరుణంలో తెలుగు భాష, సాహిత్యాల పట్ల అపారమైన ఆసక్తి, అనురక్తి ఉన్న గౌ. ఉపరాష్ట్రపతి చేతులమీదుగా తమ 100వ పుస్తకావిష్కరణ జరగడం తమ అదృష్టంగా భావిస్తూ, 1995 లో ప్రారంభం అయిన తమ పుస్తక ప్రచురణల పురోగతిని వంగూరి ఫౌండేషన ఆఫ్ అమెరికా వ్యవస్థాపక అధ్యక్షులు వంగూరి చిట్టెన్ రాజు తమ స్వాగతోపన్యాసంలో క్లుప్తంగా వివరించారు. ఈ పుస్తకం తమ 100వ ప్రచురణగాను, వంగూరి ఫౌండేషన్ గత 27 ఏళ్ళగా సాధించిన ప్రగతిని, సాహిత్య ప్రస్థానాన్ని పదిలపరిచిన వీడియో ప్రసారాన్ని ఉప రాష్ట్రపతి ఎంతో ఆసక్తితో వీక్షించి, ప్రశంసించారు. ఈ అవిష్కరణ మహోత్సవానికి రాధిక మంగిపూడి వ్యాఖ్యాతగా నిర్వహించారు. 7వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు ప్రధాన నిర్వాహకులు రత్నకుమార్ కవుటూరు (సింగపూర్), రావు కొంచాడ (మెల్ బోర్న్), వంశీ రామరాజు (హైదరాబాద్), జొన్నలగెడ్డ మూర్తి (ఇంగ్లండ్), శాయి రాచకొండ లతో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలకు చెందిన ప్రవాసాంధ్రులు, తెలుగు భాషాభిమానులు, తెలుగు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి దక్షిణ ఆఫ్రికాకు చెందిన ప్రధాన నిర్వాహకులు రాపోలు సీతారామరాజు వందన సమర్పణ చేశారు. 2020 అక్టోబర్‌లో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, శ్రీ సాంస్కృతిక కళా సారధి- సింగపూర్, తెలుగు మల్లి - ఆస్ట్రేలియా, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగు సమాఖ్య - యునైటెడ్ కింగ్ డమ్, దక్షిణ ఆఫ్రికా తెలుగు సాహిత్య వేదిక - జొహానెస్ బర్గ్ వారు సంయుక్తంగా నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులోని అంశాలను "సభావిశేష సంచిక" పుస్తక రూపంలో తీసుకొచ్చారు. ఈ ఆవిష్కరణ మహోత్సవం తర్వాత జూమ్ వేదిక లో జరిగిన "సభా విశేష సంచిక" దయాస్పోరా తెలుగు కథానికి -15, వెనుతిరగని వెన్నెల (డా.కె.గీత) "వీరి వీరి గుమ్మడి పండు, వీరి పేరేమి?( డా. చాగంటి కృష్ణకుమారి) గ్రంథాల పరిచయం, 7వ ప్రపంచ సాహితీ సదస్సు జ్ఞాపకాల రవళి కార్యక్రమం రెండు గంటలకి పైగా అంతర్జాలంలో విజయవంతంగా జరిగింది. ఈ వేదికలో ఆ సదస్సు ప్రధాన నిర్వాహకులు, పాల్గొన్న కొందరు వక్తలు, వేదిక నిర్వాహకులు మొదలైన వారు పాల్గొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

# కవితా మేఘమాల ఆవిష్కరణ





పద్మభూషణ్ దేవులపల్లి కృష్ణ శాస్త్రి 124 జయంతి కార్యక్రమాన్ని శ్రీ సాంస్కృతిక కళాసారథి సింగపూర్, వంశీ - శుభోదయం సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వర్చువల్‌గా నిర్వహించారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ స్వర్ణోత్సవ ప్రచురణగా 17 దేశాలకు చెందిన 250 మంది కవయిత్రులు రచించిన కవితా మేఘమాల అనే కవితా సంకలనాన్ని ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆవిష్కరించారు. దేవులపల్లి రచించిన సినిమా పాటలను ఆలనాటి నటి అలనాటి నటీమణి జమునా తలచుకుని ప్రసంగించారు. శ్రీ సాంస్కృతిక కళాసారథి అధ్యక్షులు కవుటూరు రత్నకుమార్ మాట్లాడుతూ.. సింగపూర్ నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించగలగడం తమ అదృష్టమన్నారు. వంశీ అధ్యక్షులు రామరాజు మాట్లాడుతూ.. దేవులపల్లి ఫౌండేషన్ అధ్యక్షురాలు లలిత రామ్ అందించిన ఆర్థిక సహకారంతో, కవితా మేఘమాల సంకలనాన్ని ప్రచురించామన్నారు ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆవుల మంజులత, రాధిక మంగిపూడి, కలపటపు లక్ష్మీ ప్రసాద్‌లతో పాటు దేవులపల్లి కుటుంబ సభ్యులు లలితారామ్, రత్నపాప, సీతా రత్నాకర్, శారద తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్ తెలుగు సమాజం, టీటీడీ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు

సింగపూర్ తెలుగు సమాజం, తిరుమల తిరుపతి దేవస్థానములు, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగము, మలేషియా తెలుగు సంఘాలు సంయుక్తంగా వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాయి. అందులో భాగంగా సుందరకాండ నవగ్రహ అనుగ్రహ దీక్ష అనే అంశంపై వర్చువల్ సదస్సు నిర్వహించారు. సుమారు 20 దేశాలకు చెందిన వారు ఈ వేడుకల్లో భాగమయ్యారు. సమాజ శ్రేయస్సు కొరకు ఉచితంగా నిర్వహించిన ఈ దీక్షా కార్యక్రమానికి తితిదే ఛైర్మెన్ వైవీ సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాల్మీకి రామాయణం మానవాళికి మార్గనిర్దేశనమని సుబ్బారెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. త్రేతాయుగం నాటి రామాయణాన్ని నేడు ప్రతి ఒక్కరూ అనుసరించేలా మహర్షి వాల్మీకి రచించారని చెప్పారు. విశిష్టఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రామాయణమే మానవ జీవన పారాయణమన్నారు. భారతీ-




య సనాతధర్మం విశిష్టతను రామయణం ద్వారా వాల్మీకి మహర్షి జాతికి తెలియజేశారన్నారు. సింగపూర్ తెలుగు సంఘం అధ్యక్షుడు కోటిరెడ్డి అందరికీ వాల్మీకీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థకు రామాయణం తార్కాణం అన్నారు. ఇలాంటి భక్తి సంబంధ కార్యక్రమాలద్వారా అందరిలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందన్నారు. ఈ సదస్సులో సుమారు 20 దేశాల నుండి పాల్గొన్నారని, యూట్యూబ్ మరియు ఫేస్బుక్ ద్వారా పెద్దసంఖ్యలో ప్రవాసులు వీక్షించారని కార్యక్రమ నిర్వాహకులు, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు జ్యోతీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అంతర్జాతీయ ప్రశంసా పత్రాన్ని అందిస్తామని తెలిపారు. సభాధ్యక్షురాలుగా డా మహదేవమ్మ, పర్యవేక్షకురాలుగా డా. కృష్ణవేణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మలేషియా తెలుగు సంఘము అధ్యక్షులు డా. వెంకట ప్రతాప్, ఉపాధ్యక్షులు సూర్య నారాయణ, మేడూరి మాధవకృష్ణ శర్మ (అమెరికా), మల్లికేశ్వరరావు (ఆస్ట్రేలియా), సింగపూర్ తెలుగు సమాజం కార్యదర్శి సత్య చిర్ల తదితరులు పాల్గొన్నారు.







# తానా పుస్తక మహోద్యమం ప్రారంభం

తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన "పుస్తక మహోద్యమాన్ని" తానా అధ్యక్షులు అంజయ్య చౌదరి లావు అట్లాంటా నగరంలో పలువురు స్నేహితులకు వివిధ పుస్తకాలను బహుమతులుగా అందజేసి లాంఛనంగా ప్రారంభించారు. పుస్తకాలను కొని మిత్రులకు, బంధువులకు, పిల్లలకు బహుమతులుగా అందించే అక్షరాల పండుగ అని, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర, వేదిక సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ఈ బృహత్ యజ్ఞంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏ సందరరేలోనైనా సరే తమకు ఇష్టమైన పుస్తకాలను కొనుగోలుచేసి ఆత్మీయులకు బహుమతులుగా అందజేసే అలవాటును ప్రోత్సహించడం, కనీసం పాతిక వేల పుస్తకాలను పాఠకుల చేతుల్లోకి తీసుకువెళ్ళే లక్ష్యంగా సాగుతున్నామని, అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ పుస్తక మహోద్యమానికి అనేక సాహితీ సంస్థలు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు, రచయితలు, పాఠకుల నుండి తొలినుంచే విశేష స్పందన లభిస్తోందని, ఈ కార్యక్రమం వచ్చే సంక్రాంతి పండుగ వరకు ఒక ఉద్యమంగా సాగుతుందని, అందరూ పాల్గొని ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయమని కోరారు.

# డాలస్‌లో నాట్స్ వ్యాక్సిన్ డ్రైవ్



అమెరికాలో తెలుగువారికి అండగా నిలిచే ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ అమెరికాలో తెలుగువారి కోసం ఉచితవ్యాక్సిన్ డ్రైవ్ చేపట్టింది. నాట్స్ డాలస్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డాలస్ లో దాదాపు 500 మందికిపైగా తెలుగు చిన్నారులకు వ్యాక్సిన్స్ వేశారు. ఇందులో 5 నుంచి 11 ఏళ్ల లోపు చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఇప్పటికే వ్యాక్సిన్ వేయించుకున్న పెద్దలకు బూస్టర్ డోస్ ఇచ్చారు. గ్రేట్ ఫార్మసీ, అండ్ ఇండిపెండెన్స్ ఫార్మసీ వాళ్లసహకారంతో నాట్స్ ఈ కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించింది. నాట్స్ అధ్యక్షుడు విజయ్ శేఖర్ అన్నే ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో నాట్స్ డాలస్ విభాగం నాయకులు స్థానిక తెలుగువారికి ఈ వ్యాక్సిన్ డ్రైవ్ పట్ల అవగాహనకల్పించి ఎక్కువ మంది వ్యాక్సిన్ వేయించుకునేలా చేశారు. నాట్స్ వైస్ ప్రెసిడెంట్ బాపు నూతి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్స్ కిషోర్ వీరగంధం, ఆది గెల్లి, కిషోర్ కంచర్ల, ప్రేమ్ కుమార్ లతో పాటు, జోనల్ వైస్ ప్రెసిడెంట్ భాను లంక, చాప్టర్ కోఆర్డినేటర్ రాజేంద్ర కాట్రగడ్డ, రాజేంద్ర యనమల తదితర స్థానిక డాలస్ నాట్స్ విభాగ నాయకులంతా ఈ కార్యక్రమం దిగ్విజయంచేయడంలో తమ వంతు పాత్ర పోషించారు. వ్యాక్సిన్ వేయించుకున్న వారంతా నాట్స్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపైప్రశంసల వర్షం కురిపించారు. నాట్స్ తెలుగువారి పట్ల బాధ్యతతో వ్యాక్సిన్ డ్రైవ్ చేపట్టిందని అభినందించారు. నాట్స్ ఛైర్మన్ శ్రీధర్ అప్పసాని టెక్సాస్ చాప్టర్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ పలు ఇతర చాప్టర్స్ కూడాఇదేవిధమైన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

నమస్తే NRI .నెట్

World Digital News Portal For NRI Telugus

# క్యాట్స్ దీపావళి వేడుకలు

దీపావళి వేడుకలను వర్జీనియాలో తెలుగువాళ్ళు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. స్థానిక ప్రాంతీయ తెలుగు సంఘం రాజధాని ప్రాంతీయ తెలుగుసంఘం (క్యాట్స్) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎంతోమంది పాల్గొన్నారు. క్యాట్స్ అధ్యక్షురాలు సుధారాణి కొండపు ఆధ్వర్యంలో ఛాంటిలీ, వర్జీనియాలో జరిగిన ఈ వేడుకల్లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి అందరినీ మైమరపింపజేశారు. కోవిడ్ తరువాత ఎపుడెపుడు పండుగలకు కలుసుకుందామా అని ఎదురు చూసేవారికి ఈవేడుకలు ఎంతో ఆనందాన్ని పంచాయి. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జరిగిన ఈ వేడుకలకు జనరల్ సెక్రటరీ దుర్గాప్రసాద్ గంగిశెట్టి స్వాగతం పలుకగా CATS కార్యవర్గం మరియు మదన్మోహన్ దంపతులు దీపప్రజ్వలన మరియు అభిరామ్ వినాయక ప్రార్థనతో మొదలైంది .కల్చరల్ ఛైర్ హరీష్ కొండమడుగు తమ అడ్వైజర్లు గోపాల్ మరియు లక్ష్మిబాబు గారి ఆధ్వర్యంలో తమ విభాగం సహాయంతో 150 మందికి పైగా కళాకారులతో 6 గంటలు నిర్విరామంగా ఎన్నారై స్ట్రీమ్స్ వారి ఎల్ఇడి స్క్రీన్స్‌పై జరిగిన ఈ ప్రదర్శనలలో కూచిపూడి డాన్స్ అకాడమీ వారి " పుత్తడిబొమ్మ పూర్ణమ్మ " న ృత్య నాటిక మరియు ఇంద్రాక్షి , శ్రేష్టల తెలుగు పద్యపఠనం ప్రత్యేక ఆకర్షణగా నిలువగా సాయికాంత గారి శిష్యుల కాళియమ-ర్ధనం , శ్రావణి డాన్స్ స్కూల్ వారి దసరా థీమ్ , ముద్ర ఆర్ట్స్ వారి కూచిపూడి మరియు నాట్యమార్గంవారి భరతనాట్యం ,లలితారాంపల్లి , మధురంస్కూల్ వారి మధురసంగీతం , హరిగారి వేణుగానం , శ్రవణ్ గారి శిష్యబ ృంద వాయిద్య నైపుణ్యం , డిసి మెట్రో దేశీటాలెంట్ వారి సంగీత విభావరి , చైతన్యపోలోజు గారి సాంప్రదాయ వస్త్రాలంకరణ( ఫ్యాషన్ షో) స్వర్ణ, సుప్రజల టాలివుడ్ డాన్స్ లు, వందేమాతరం డాన్స్ మొదలైన ఎన్నోకార్యక్రమాలతో సంబరాలు అంబరాన్నం టాయి. లౌడన్ కౌంటీ ఛైర్ ఫిలిస్ రాండల్, వర్జీనియా సెనెటర్ జెన్నిఫర్ బాయ్‌స్కో, డెలిగేట్స్ సుహాస్ సుబ్రహ్మణ్యం, డెలిగేట్ వెండీ గూడీటిస్ ప్రత్యేక అతిథులుగా విచ్చేసి దీపావళి పండుగను సెలవుదినంగా ప్రకటిస్తున్నట్లుగాను మరియు అక్టోబరు నెలను హిందూ హెరిటేజ్ మంత్ గా ప్రకటిస్తూ పత్రాలను కేట్స్ వ్యవస్థాపకులు చిత్తరంజన్ గారికి మరియు అధ్యక్షురాలు సుధారాణికి అందజేసారు. అలాగే వేణు నక్షత్రంగారు తన స్వీయరచన "అరుగు" పుస్తకాన్ని సుధారాణిగారికి అందజేశారు. ఉపాధ్యక్షులు సతీష్ వడ్డి మన కార్యక్రమానికి దీపావళి అభినందనలందించిన అమెరికా ప్రజాప్రతినిధులతో పాటు రాజకీయాలలో మన తెలుగువారు శ్రీధర్ నాగిరెడ్డి , మంగ అనంతాత్ముల , శ్రీలేఖ పల్లెలతో పాటు తదితరులకు క ృతజ్ఞతలు తెలియజేసారు.




## తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్ (TAGB) ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు







## పిల్లల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించడం అవసరం

చిన్నప్పుడే పిల్లలను వైదిక, ధార్మిక, ఆధ్యాతిక కార్యక్రమాల్లో పాలు పంచుకునేలా తల్లితండ్రులు ప్రోత్సహించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రహ్మణియన్ సూచించారు. ధర్మం కోసం కృషి చేయడం ప్రతి పౌరుడి కర్తవ్యమని చెప్పారు. దర్శనమ్ ఆధ్యాత్మిక మాసపత్రిక 17 వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రవీంద్రభారతిలో జరిగిన ప్రముఖ ప్రవచన కర్త సామవేదం షణ్ముఖశర్మకు గురుసత్కారం, స్వర్ణ కంకణ ప్రదానం, పుష్పాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్.వి.రామసుబ్రహ్మణియన్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రమణాచారి, పద్మభూషణ్ డా.కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జస్టిస్ వి. రామసుబ్రహ్మణియన్ మాట్లాడుతూ ప్రస్తుత తరానికి ఆధ్యాత్మిక విలువలు, వేద విజ్ఞానం తెలిసేలా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ షణ్ముఖ శర్మ ఆధ్యాత్మిక ప్రవచనాలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దర్శనమ్ సంపాదకులు మరుమాముల వెంకటరమణశర్మ, సభా నిర్వాహకులు మడిపల్లి దక్షిణామూర్తి, కవి, రచయిత మరుమాముల దత్తాత్రేయశర్మ , మోతూ్కరు సత్యనారాయణశర్మ, డా.సత్య సింధుజ, డా.మోతూ్కరు సత్యనారాయణశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



# "ఆటా నాదం" పాటల పోటీలు







అమెరికా తెలుగు సంఘం (ఆటా) "ఆటా నాదం" పాటలపోటీలను ఆన్లైన్ లో జూమ్ ద్వారా నిర్వహిస్తుంది. దాదాపుగా 200 మంది గాయని గాయకులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుండి పాల్గొన్నారు. ఉత్తరాధ్యక్షులు మరియు ఆటా సేవ డేస్, ఆటా వేడుకల చైర్ మధు బొమ్మినేని, పాలకమండలి సభ్యులు, సంయుక్త కార్యదర్శి, ఆటానాదం కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి ఆల, పాలక మండలి సభ్యులు సేవ డేస్, ఆటా వేడుకల కో చైర్ అనిల్ బొద్దిరెడ్డి, పాలక మండలి సభ్యులు సేవ డేస్, ఆటా వేడుకల కో చైర్ శరత్ వేముల, పాలకమండలి సభ్యులు ఆటా నాదం కోఆర్డినేటర్ శారద సింగిరెడ్డి మాతృదేశంలో ఇరు తెలుగురాష్ట్రాలలో ప్రతిభఉన్న గాయనిగాయకుల కోసం మొదటిసారిగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆటా సంస్థ "ఆటా నాదం" పాటల పోటీలను అక్టోబర్ 23న ప్రిలిమినరీ రౌండ్ తో ప్రారంభించి సెమి ఫైనల్స్ నవంబర్ 6న ముగించింది. ఈ కార్యక్రమాలకు సంగీత దర్శకులు, ప్లేబాక్ సింగర్ నిహాల్ కొందూరి, ప్లేబాక్ సింగర్, సినీ మ్యుజిషియన్ యూనియన్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, సంగీత దర్శకులు, ప్లేబ్యాక్ సింగర్ సాయి శ్రీకాంత్ వెల్లల, ప్లేబాక్ సింగర్ నూతన మోహన్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఇరు తెలుగు రాష్ట్రాలనుండి పదకొండు మంది గాయని గాయకులు అభినవ్ అవసరాల, గీత మహతి పిసుపాటి, జ్యోస్న నిమ్మలపాడి, లక్ష్మి శ్రీవల్లి కాందూరి, లేఖ సదా ఫణిశ్రీ వీర,మేఘన నాయుడు దాసరి, నిగమ నెల్లుట్ల, ప్రణతి కే , సాయి శృతి పొలిశెట్టి, సాకేత్ కొమ్మజోస్యుల, వెంకట సాయి లక్ష్మి హర్షిత పాసాల ఫైనల్ రౌండ్‌కు ఎంపిక అయ్యారు. గెలుపొందిన ఈ గాయని గాయకులు కోటి మ్యూజిక్ డైరెక్టర్ గారు అలాగే పైన వివరించిన నలుగురు న్యాయ నిర్ణేతల సమక్షంలో నవంబర్ 13,2021న జరిగే ఫైనల్స్ లో పోటీపడుతున్నారు.


ఆటా ఉత్తరాధ్యక్షులు ఆటా సేవ డేస్, ఆటా వేడుకల చైర్ మధు బొమ్మినేని డిసెంబర్ 5,2021 నుండి డిసెంబర్ 25 2021 వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో, అధ్యక్షులు భువనేశ్ బూజల, పాలక మండలి సభ్యులు మరియు ఆటా కార్యవర్గ బృందంతో కలిసి విద్య , వైద్య, కమ్యూనిటీ సేవలు, స్త్రీ సంక్షేమ, బిజినెస్ సెమినార్స్, ఎడ్యుకేషనల్ సెమినార్స్ లాంటి వివిధ కార్యక్రమాలు వివిధ నగరాలలో, గ్రామాలలో నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమాలతోపాటు సాహిత్య, సంగీత, నృత్య కార్యక్రమాలు మాతృదేశం కళాకారులతో వివిధ నగరాలలో నిర్వహిచబోతున్నారు. ప్రతీ రెండు సంవత్సరాలకోమారు ఆటా మహాసభలు జరుగబోయే ముందు, ప్రథమంగా తెలుగు రాష్ట్రాలలో సేవ కార్యక్రమాలు చేయడములో సంస్థ క్రమం తప్పకుండ నిర్వహిస్తోంది. ఆట వేడుకల కార్యక్రమములో భాగంగా ప్రతిభా వంతులైన యువ గాయనీ గాయకులకు ఆటా లో ప్రత్యేకమైన వేదికను కలిపించాలని సదుద్దేశము తో "ఆటా నాదం " పాటల పోటీల కార్యక్రమానికి అంకురార్పణ చేసింది. విజేతలకు "ఆటా వేడుకలు గ్రాండ్ ఫినాలే" రవీంద్రభారతి హైదరాబాద్ డిసెంబర్ 26, 2021 లో సాయంత్రం 7 గంటలకు జరిగే సాంస్కృతిక కార్యక్రములో పాడడానికి గొప్ప అవకాశాన్ని ఆటా సంస్థ కలిగిస్తోంది.

# చిరు జోరు... 154వ సినిమా ప్రారంభం



సినిమాల్లో నేటితరం హీరోలకు పోటీగా చిరంజీవి వరుస చిత్రాలతో దూసుకుపోతున్నారు. తనదైన శైలిలో పలు ప్రాజెక్టులతో ఆయన ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. చిరంజీవి నటించిన 154వ సినిమాపై అప్ డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ బాబి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా పూజ కార్యక్రమం పూర్తి చేసుకుంది. ఈ సినిమా నుంచి చిరంజీవి పోస్టర్ ను చిత్రబృందం విడుదల చేసింది. అరాచకం, ఆరంభం అంటూ.. ఈ పోస్టర్ కి టైటిల్ కూడా పెట్టారు. ఇక ఈ పోస్టర్ లో.. సిగరేట్ కాలుస్తూ చాలా స్టైల్ గా కనిపించారు చిరంజీవి. ఇక ఈ పోస్టర్ చూసిన మెగా ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఈ మధ్యే ఆచార్య చిత్రం షూటింగ్‌ని చిరూ పూర్తి చేశారు.

చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రాన్ని హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభించారు. బాబీ (కేఎస్ రవీంద్ర) దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ముహూర్తపు



సన్నివేశానికి వీవీ వినాయక్ క్లాప్‌నివ్వగా, పూరి జగన్నాథ్ కెమెరా స్విఛాన్ చేశారు. కె.రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. 'చిరంజీవి నటిస్తున్న 154వ చిత్రమిది. డిసెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను తెరకెక్కిస్తాం' అని చిత్రబృందం తెలిపింది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌లో చిరంజీవి మాస్ అండ్ రగ్డ్ లుక్‌లో శక్తివంతంగా కనిపిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: ఆర్థర్ ఏ విల్సన్, ఎడిటర్: నిరంజన్ దేవరమనే, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, కాస్ట్యూమ్ డిజైనర్: సుస్మిత కొణిదెల, సహనిర్మాత: జీకే మోహన్, స్క్రీన్‌ప్లే: కోన వెంకట్, కె.చక్రవర్తి రెడ్డి, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, మాటలు, దర్శకత్వం: కేఎస్ రవీంద్ర (బాబీ).

# సర్కార్ వారి పాట ఎప్పుడో...?



సంక్రాంతి బరిలో నిలుస్తుందనుకున్న సర్కార్ వారి పాట చిత్రం వాయిదా పడింది. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా నటించారు. ఈ చిత్రం వచ్చే ఏడాది అంటే..ఉగాది కానుకగా ఏప్రిల్ 1 వ తేదీన సర్కారు వారి పాట సినిమాను విడుదల చేయనున్నట్లు అఫీషియల్ గా ప్రకటించింది చిత్ర యూనిట్. ఈ మేరకు ఓ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కాగా.. గతంలో సంక్రాంతి కానుకగా విడుదల చేస్తామని చిత్ర బృందం ప్రకటించిన విషయం తెలిసిందే. సంక్రాంతికి వరుసగా సినిమా ఉండటంతో.. ఏప్రిల్ కి షిఫ్ట్ అయింది. స్టార్ డైరెక్టర్ పరుశురాం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. పొలిటికల్ అండ్ మాస్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇక ఈ సినిమాలో మహేష్ బాబు సరసన కీర్తిసురేష్ నటిస్తోంది. ఈ సినిమా కు నవీన్ ఎర్నేని, వై రవి శంకర్ మరియు గోపి ఆచంట నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది.



## 'స్టూవర్ట్ పురం దొంగ'గా బెల్లంకొండ శ్రీనివాస్

స్టూవర్ట్ పురం దొంగగా యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఫస్ట్ లుక్ ఆకట్టుకునేలా వచ్చింది. ఈ సినిమాకు దర్శకుడిగా కె ఎస్ పరిచయం అవుతున్నారు. ఈ సినిమాకు మణిశర్మ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాను స్టూవర్ట్ పూరంలోని గజ దొంగ అయిన నాగేశ్వర రావు జీవిత కథ ఆధారం తెరకెక్కిస్తున్నారు.

# 'త్రీ రోజెస్'...మామూలు టేస్ట్ కాదు...

దర్శకుడు మారుతి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లోకి అరంగేట్రం చేస్తూ రూపొందిస్తున్న వెబ్‌సిరీస్ 'త్రీ రోజెస్'. ఎస్.కె.ఎన్.నిర్మాత. 'ఆహా' ఓటీటీలోత్వరలో విడుదలకానుంది. 'రీతూ, ఇందు, జాన్వీ అనే ముగ్గురమ్మాయిల కథ ఇది. ఆధునిక భావాలు కలిగిన వారు స్వతంత్ర వ్యక్తిత్వంతో జీవితాన్ని గడుపుతుంటారు. అనవసరపు కట్టుబాట్లు, బాధ్యతలు అంటే విముఖత ప్రదర్శిస్తుంటారు. తమ మనసుకు నచ్చినట్లుగా ఉండాలని కోరుకునే వారి జీవితాల్లో జరిగే సంఘటనల సమాహారమే ఈ వెబ్‌సిరీస్ కథాంశం' అని మారుతి తెలిపారు. ఇషారెబ్బా, పాయల్‌రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ వెబ్‌సిరీస్ టీజర్‌ను కథానాయిక నిధి అగర్వాల్ ఇటీవల విడుదల చేశారు. వినోదం, రొమాన్స్ అంశాలతో ఈ సిరీస్ అందరిని ఆకట్టుకుంటుందని కథానాయికలు తెలిపారు.





# బాలకృష్ణకు జోడీగా శృతిహాసన్

ఈ ఏడాది 'వకీల్‌సాబ్' చిత్రంతో తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది చెన్నై సోయగం శృతిహాసన్. ప్రస్తుతం ఆమె తెలుగు, హిందీ భాషల్లో చక్కటి అవకాశాలతో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ తెలుగులో బాలకృష్ణ సరసన నాయికగా ఖరారైంది. బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనుంది. యథార్థ ఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. భారీ నిర్మాణ విలువలతో మైత్రీ మూవీమేకర్స్ సంస్థ నిర్మించనుంది. త్వరలో చిత్రీకరణ ప్రారంభించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా శృతిహాసన్‌ను ఎంపిక చేసినట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సుందరి తొలిసారి బాలకృష్ణతో జోడీకట్టబోతుండటం విశేషం. ఈ సినిమాకు సంబంధించిన మిగతా వివరాల్ని త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, సంగీతం: తమన్, దర్శకత్వం: గోపీచంద్ మలినేని.

# కమల్ ఎంట్రీ అదిరింది..!



లోకనాయకుడు కమల్ హాసన్ సినిమాలు అంటే అభిమానులలో ఏ రేంజ్ అంచనాలు ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దర్శకుడిగా, నటుడిగా, నిర్మాతగా, సింగర్‌గా, స్క్రీన్‌రైటర్‌గా, పాటల రచయితగా, టెలివిజన్ హోస్ట్ గా ప్రేక్షకులని ఎంటర్‌టైన్ చేస్తూ వస్తున్నాడు. కమల్ మూడేళ్ల క్రితం విశ్వరూపం2 లో కనిపించిన విషయం తెలిసిందే. ఆయన తర్వాత ఆయన భారతీయుడు సినిమాని ప్రారంభించారు. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడింది. దీంతో విక్రమ్ అనే సినిమా మొదలు పెట్టాడు. నగరం, ఖైది, మాస్టర్ వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో దర్శకుడు లోకేశ్ కనకరాజ్ డైరెక్టర్‌గా తనేంటో ప్రూవ్ చేసుకున్నారు. ఇప్పుడు సీనియర్ హీరో కమల్ హాసన్‌తో మూవీ చేస్తున్నారు. కమల్‌ని ఎలా చూపిస్తాడు అని అందరు చూపిస్తున్న నేపథ్యంలో తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో కమల్ ఎంట్రీ అదిరిపోయేలా కనిపించింది. 48 సెకన్ల నిడివి గల వీడియో ఇప్పుడు దుమ్మురేపుతోంది. యూ ట్యూబ్‌లో దుమారం సృష్టిస్తుంది. ఓ జైల్లో నుంచి తప్పించుకుంటున్న క్రమంలో పోలీసులు వెంటపడుతుంటారు. కాల్పులు జరుపుతుంటారు. పోలీస్ రక్షణ కవచాలను అడ్డుపెట్టుకుని ఒక్కసారిగా ఓపెన్ చేసి తనదైన యాక్షన్ లుక్‌తో కమల్ ఎంట్రీ అదిరిపోయేలా ఉంది. కమల్ బర్త్ డే కి ఇది అదిరిపోయే గిఫ్ట్ అని అంటున్నారు. ఈ చిత్రంలో కమల్ హాసన్ హీరోగా నటిస్తుండగా, విజయ్ సేతుపతి, మలయాళ నటుడు ఫాహద్ ఫాజిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




రవితేజ కథానాయకుడిగా సుధీర్‌వర్మ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా చిత్రానికి 'రావణాసుర' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టీ టీమ్ వర్క్స్ పతాకంపై అభిషేక్ నామా నిర్మిస్తున్నారు. శుక్రవారం ఈ చిత్ర టైటిల్, ఫస్ట్‌లుక్ విడుదలచేశారు. ఈ పోస్టర్‌లో లాయర్ దుస్తుల్లో రక్తం కారుతున్న సుత్తి పట్టుకొని తీక్షణమైన చూపులతో రవితేజ కనిపిస్తున్నారు. దశావతారాలతో విభిన్నంగా రూపొందించిన ఫస్ట్‌లుక్ ఆసక్తిని రేకెత్తిస్తున్నది. 'హీరోలు ఉండరు' అనే క్యాప్షన్ చూస్తుంటే రవితేజ నెగెటివ్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. చిత్రబృందం మాట్లాడుతూ 'అభినవ రావణాసురుడి కథ ఇది. రవితేజ హీరోనా? విలన్‌గా కనిపిస్తాడా? అన్నది ఉత్కంఠ భరితంగా ఉంటుంది. సరికొత్త కాన్సెప్ట్‌తో యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఈ చిత్రం కోసం ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు పనిచేయబో తున్నారు' అని తెలిపారు. ఈ చిత్రానికి కథ: శ్రీకాంత్ విస్సా.

# ఉప్పల్ భగాయత్ ప్లాట్ల విక్రయానికి భారీ ప్రచారం



ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లోని ప్లాట్ల విక్రయానికి హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) నగరంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నది. 450 ఎకరాల్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, విద్యుత్, పార్కులతో లేఅవుట్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం నగరంలో రియల్ రంగం ఊపందుకోవడంతో మూడు దశల్లో ఏర్పాటు చేసిన లేఅవుట్లలోని 44ప్లాట్లను ఆన్‌లైన్‌లోనే విక్రయించేందుకు హెచ్‌ఎండీఏ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. ఉప్పల్ భగాయత్ లేఅవుట్ ప్రధాన ద్వారం వద్ద హెచ్‌ఎండీఏ అధికారులు ప్రత్యేకంగా కౌంటర్‌ను, ప్లాట్ల వివరాలతో కూడిన లేఅవుట్ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, ఎస్టేట్, ప్లానింగ్ విభాగాలకు చెందిన సిబ్బంది విక్రయానికి ఉంచిన ప్లాట్ల వివరాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారికి వివరిస్తున్నారు. అదేవిధంగా అమీర్‌పేటలోని మైత్రీవనం, స్వర్ణ జయంతి కాంప్లెక్స్ ప్రాంగణంలోనూ ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారు. అంతేకాకుండా నగరంలోని పలు చోట్ల హోర్డింగ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు డిజిటల్ ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ఈనెల 15న ప్రీ బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 30వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసేందుకు గడువు విధించారు. డిసెంబర్ 2, 3 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి ఆన్‌లైన్ వేలం ఉంటుందని హెచ్‌ఎండీఏ అధికారులు పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో పెరిగిన గృహ విక్రయాలు




కరోనా మహమ్మారి నుంచి హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా తేరుకుంటోంది. ఉద్యోగ భద్రత పెరగడం, వర్క్ ఫ్రం ఆఫీస్ మొదలవుతుండటంతో, ఐటీ/ఐటీఈఎస్ రంగాలలో నియామకాలు జోరందుకోవటం, గృహ రుణ వడ్డీ రేట్లు తక్కువగా ఉండటం, డెవలపర్ల ఆకర్షణీయమైన పథకాలు.. వంటివి నగర రియల్టీ రంగంలో జోష్ నెలకొనేలా చేసింది. నిర్మాణ కార్మికులలో కూడా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం కావటంతో నిర్మాణ పనులు స్పీడందుకున్నాయి. డెవలపర్లు కొత్త ప్రాజెక్ట్‌ల లాంచింగ్స్‌పై ఆచితూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇన్వెంటరీ, నిర్మాణంలో ఉన్న గృహాలను విక్రయించడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. దానికి తగ్గట్టే రియల్ ఎస్టేట్‌లో గృహాల కొనుగోలు విక్రయాలు బాగానే ఊపందుకున్నాయి.

ఏడాది మూడో త్రైమాసికంలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో రికార్డ్ స్థాయిలో గృహ విక్రయాలు జరిగినట్లు సర్వేలో వెల్లడైంది. గతేడాది క్యూ3తో పోలిస్తే 308 శాతం వృద్ధి నమోదయింది. గతేడాది క్యూ3తో పోలిస్తే ఈ ఏడాది క్యూ3లో హైదరాబాద్‌లో ప్రాజెక్ట్‌ల లాంచింగ్స్‌లో 67 శాతం వృద్ధి నమోదయితే, విక్రయాల్లో మాత్రం 308 శాతం పెరుగుదల కనిపించింది. కొనుగోలుదారులు పెద్ద సైజు గృహాల కొనుగోళ్లకు మక్కువ చూపుతున్నారని అనరాక్ గ్రూప్ చైర్మన్ అనూజ్ పూరీ తెలిపారు. 2021 క్యూ3లో 6,735 యూనిట్లు అమ్ముడుపోయాయి. ఈ ఏడాది క్యూ2లో ఇది 3,240 యూనిట్లుగా ఉన్నాయి. త్రైమాసికంతో పోలిస్తే 108 శాతం పెరుగుదల. గతేడాది క్యూ3లో నగరంలో 1,650 గృహ విక్రయాలు జరిగాయి. కొత్త గృహాల ప్రారంభాలు చూస్తే.. 2021 క్యూ3లో 14,690 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. క్యూ2లో 8,850 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. త్రైమాసికంతో పోలిస్తే 66 శాతం వృద్ధి. ఇక గతేడాది క్యూ3లో 4,900 గృహాలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌తో సహా దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఈ ఏడాది క్యూ3లో 62,800 ఇళ్లు అమ్ముడుపోయాయి. క్యూ2లో 24,560 యూనిట్లు సేల్ అయ్యాయి. ఈ ఏడాది క్యూ3లో మొ-త్తం 64,560 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. క్యూ2లో 36,260 గృహాలు ప్రారంభమయ్యాయి. అంటే గత త్రైమాసికంతో పోలిస్తే 78 శాతం పెరుగుదల. గతేడాది క్యూ3లో 32,530 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. అంటే ఏడాదితో పోలిస్తే 98 శాతం వృద్ధి రేటు. ఈ ఏడాది క్యూ3లోని లాంచింగ్స్‌లలో రూ.40%--%80 లక్షల మధ్య ధర ఉండే మధ్యస్థాయి ఇళ్ల వాటా 41 శాతం, రూ.80 లక్షల నుంచి రూ.1.5 కోట్ల మధ్య ధర ఉండే ప్రీమియం గృహాల వాటా 25 శాతం, రూ.40 లక్షల కంటే తక్కువ ధర ఉండే అఫర్డబుల్ హౌసింగ్ వాటా 24 శాతంగా ఉన్నాయి. నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో 2021 క్యూ3లో ధరలు 3 శాతం మేర పెరిగాయి. దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో చ.అ. ధర సగటున రూ.5,760గా ఉంది. గతేడాది క్యూ3లో చ.అ. సగటు ధర రూ.5,600గా ఉండేది.



*Beautiful Investments for Peaceful Life.....*

# Surabhi gardens-2

Warm Welcome to

URBAN FARMING COMMUNITY

## Farms & Resorts @ Kolanupaka

LIVE WITH NATURE
FARMING IS THE FUTURE

Project by :

**KAKSHAYANI**
INFRA AND DEVELOPERS PVT. LTD.

Surabhi Gardens 1 & 2

### Project Highlights

- 40' ft & 30'ft Roads
- Club House
- Swimmingpool
- Children Play Area
- Club House Membership
- Convention Hall
- Plantation Supervision
- 100% Eco Friendly Weather
- Goshala
- Cottages & Restaurant Facility
- Well Designed Parks
- Drip Irrigation System
- 24/7 Security with Fencing
- 100% Vaasthu

### Location Highlights

- 50 Acres Prestigious Mega Farming Land
- 2000 Year Old Historical Jain Mandir
- Famous Sri Someshwara Swamy Temple
- Archeology Museum
- 10 miles drive to Yadagirigutta Temple
- 1.5 kms to Siddipet, Karimnagar Highway
- 5 min. drive to Aler Rly. Station & Bus Stand
- 6 kms from (Warangal-Hyd) Highway
- Close to Engineering & Medical Colleges

3rd Floor, Telangana Co Operative Society Building, SBH Colony,
LB Nagar, Hyderabad. Landmark : LB Nagar Metro Station

**OFFICES : TARNAKA | KARMANGHAT | L.B. NAGAR**

**CELL : 98666 67353**


Site Original Photos


Site Original Photos


Site Original Photos


Site Original Photo


Site Original Photos


Site Original Photos


Site Original Photos

RNI APTEL/ 2010 / 34498

NCC WISHES A PROMISING BRIGHTER NEW YEAR
HAPPY 2021 NEW YEAR

Toll-Free: **767-100-4000**

**NCC Urban**

READY TO MOVE-IN




**Enjoy Our Extended Special Offer New Blocks - 7 & 12**

**PAY LITTLE**
**10% NOW**

**AVAIL MAX**
**80% LOAN**

**COMPLETE PAY**
**10% HANDOVER**

6 Blocks are Vibrant with Residents
Block-7 & 12 are open for Bookings

# NCC URBAN ONE

@ NARSINGI CIRCLE

Integrated township with gated community residential and commercial at the most happening place Narsingi Circle

RERA No: Po2400000379 For Blocks - 6, 8 & 12

- 3 & 4 BHK Luxury Units
- All Premium Facilities
- Excellent Lobbies Wide Corridors
- Spacious Floor Plans
- Lush Greens
- Clubhouse with Amenities

Block-5 in Hand Over Process
Block-6 is Nearing Completion
Blocks - 7 & 12 are Open for Bookings

Premium Confominiums of
4 BHK Simplex & 5 BHK Duplex

NCC Urban Gardenia @ GACHIBOWLI

ONLY FEW UNITS AVAILABLE



Contact: **99498 33255, 80083 00381, 91001 77728, 70329 97961**

saleshyd@nccurban.com | www.nccurban.com

**Hyderabad | Bengaluru | Chennai | Guntur | Kochi | Ranchi**